క్లుప్తంగా

ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన

సూర్యాపేటటౌన్ : ట్రాఫిక్ కొత్త రూల్స్‌పై ఆటో డ్రైవర్లకు గురువారం జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ పోలీసులు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్‌ఐ సాయిరాం మాట్లాడారు. ప్రతి ఆటో డ్రైవర్ తన ఆర్సీ కార్డులు, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్, వెహికల్ ఫిట్నెస్ కలిగి ఉండాలని అన్నారు. డ్రైవర్లు కచ్చితంగా యూనిఫాం ధరించాలన్నారు. రూల్స్ పాటించకపోతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ బుచ్చయ్య, రమణారెడ్డి, కానిస్టేబుల్ జానకి రాములు, సంతోష్, ఆంజనేయులు పాల్గొన్నారు.

గ్యారంటీలను అమలు చేసిన ఘనత కాంగ్రెస్‌దే



కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పుతున్న దామోదర్ రెడ్డి

భానుపురి : ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలను ఆరు నెలల వ్యవధిలోనే అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీదేనని మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి, ఏఐసీసీ సభ్యుడు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు. ఆత్మకూరు మండలంలోని మంగలి తండా మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ నాయకులు లూనావత్ నాగరాజుతో పాటు 50 మంది కార్యకర్తలు, నాయకులు గురువారం జిల్లా కేంద్రంలోని వైట్ హౌజ్‌లో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆర్డీఆర్ వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీ మండల సీనియర్ నాయకులు సత్తిరెడ్డి, మద్ది సుధాకర్ రెడ్డి, తన్నీరు చిన్న నరసయ్య, దవుడ, ఎల్ రామ్మూర్తి, కాలు, నరేందర్ నాయుడు, కృష్ణ, అమ్ము, కీర్య నాయక్, గణేష్, సైదులు, శ్రీను, సైదులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



తిరుమలగిరిలో చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మందుల సామేల్

తిరుమలగిరి : ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం పేదలకు వరంలాంటిదని తుంగతుర్తి శాసన సభ్యుడు మందుల సామేల్ అన్నారు. గురువారం తిరుమలగిరిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 21 మంది లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ శాగంటి అనసూయరాములు, పార్టీ మండల అధ్యక్షుడు వై.నరేష్, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు కందుకూరు అంబేద్కర్, సుంకరి జనార్దన్, జమ్మిలాల్, బత్తుల శ్రీను, కందుకూరి లక్ష్మయ్య, సుధాకర్, వంశీ, అబ్బాస్, సోమేష్ తదితరులు పాల్గొన్నారు.

స్కూల్ బ్యాగుల పంపిణీ

మద్దిరాల : మల్లు స్వరాజ్యం జ్ఞాపకార్థం అంకితం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మామిండ్లమడవ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు, అంగన్‌వాడీ చిన్నారులకు గురువారం స్కూల్ బ్యాగులు పంపిణీ చేశారు.కార్యక్రమంలో స్వరాజ్యం కుమార్తె పాతూరి కరుణ పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో అంకితం చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు భీమిరెడ్డి నరసింహారెడ్డి, కుమారులు భీమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, మల్లు కపోతం రెడ్డి, మల్లు కళింగరెడ్డి, మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు.

తుంగతుర్తి : మల్లు స్వరాజ్యం జ్ఞాపకార్థం కర్విరాల కొత్తగూడెం ప్రాథమిక, ఉన్నత పాఠశాల, అంగన్వాడీ కేంద్రాలలోని విద్యార్థులకు అంకితం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మల్లు స్వరాజ్యం కూతురు పాదూరి కరుణ గురువారం బ్యాగులు పంపిణీ చేశారు.

రైతులకు రుణమాఫీపై ఊరూరా సంబురాలు



సూర్యాపేట రూరల్ : రైతుకు స్వీటు తినిపిస్తున్న ఆర్డీఆర్



సూర్యాపేట రూరల్ : ర్యాలీగా కేసారం వెళ్తున్న కార్యకర్తలు, రైతులు



సూర్యాపేట రూరల్ : సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న నాయకులు



నాగారం : సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న ఎంపీ చామల, ఎమ్మెల్యే మందుల సామేల్



తిరుమలగిరి : తొండ గ్రామంలోని రైతు వేదిక వద్ద రైతుల సంబురాలు



మద్దిరాల : సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న నాయకులు

సూర్యాపేట రూరల్ : ఎన్నికల ప్రచారంలో హామీలు ఇచ్చిన విధంగానే కాంగ్రెస్ పార్టీ రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేస్తోందని మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. గురువారం సూర్యాపేట మండలం కేసారం గ్రామంలోని రైతు వేదికలో ఆయన సీఎం రేవంత్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. అనంతరం సీఎం, మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. రైతులకు ఆర్డీఆర్ స్వీట్లు తినిపించి సంతోషాన్ని పంచుకున్నారు. కార్యక్రమంలో ఏఐసీసీ సభ్యుడు సర్వోత్తమ్ రెడ్డి, ఆర్డీఓ వేణు మాధవరావు, తహసీల్దార్ శ్యాంసుందర్ రెడ్డి, ఏఓ దినకర్, నాయకులు కొప్పుల వేణారెడ్డి, కోతి గోపాల్‌రెడ్డి, అబ్దుల్ రహీం, శ్రీనివాస్, నాగుల వాసు, బైరు శైలేందర్‌గౌడ్, గోదల రంగారెడ్డి, పోలగాని బాలుగౌడ్, సైదులు పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం..

రైతుల పంట రుణాలను ఒకే విడతలో మాఫీ చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీకే దక్కిందని సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ నాయకులు గట్టు శ్రీనివాస్, డాక్టర్ రామ్మూర్తి యాదవ్ అన్నారు. రుణమాఫీ సందర్భంగా గురువారం టేకుమట్ల గ్రామంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షఫీ ఉల్లా, ఎడ్ల వీరమల్లు యాదవ్, భైరవబోయిన శ్రీను, స్వామి నాయుడు, జ్యోతి, కర్ణాకర్, తండు శ్రీనివాస్, ఫారూఖ్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

నాగారం : తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన రైతు రుణమాఫీ ప్రక్రియ దేశ చరిత్రలో నిలిపోతుందని భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. గురువారం మండల పరిధిలోని వర్ధమానుకోట రైతువేదికలో ఏర్పాటు చేసిన సీఎం రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ సమావేశానికి ముఖ్య అతిథిలుగా హాజరై మాట్లాడారు. అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ బీఎస్ లత, ఏడీఏ జగ్గునాయక్, తహసీల్దార్ బ్రహ్మయ్య, ఎంపీడీఓ ధారా శ్రీనివాస్, ఏఓ గణేష్, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల బుచ్చిబాబు, మండల అధ్యక్షుడు తొడుసు లింగయ్య, ఎల్మకంటి సోమన్న, కుంట్ల సురేందర్‌రెడ్డి, పానుగంటి నరసింహారెడ్డి, నాతి వీరమల్లు, కన్నెబోయిన వెంకటభిక్షం, ఈదుల రమేష్‌చంద్ర, బుక్క శ్రీను, వల్లాల భాను, పీఏసీఎస్ చైర్మన్లు, డైరెక్టర్లు, ఆయా గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల రూ.లక్ష లోపు రుణాలను గురువారం రుణమాఫీ చేసిన సందర్భంగా తొండ గ్రామంలోని రైతు వేదిక వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు సంబరాలు జరుపుకున్నారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగాన్ని ఆలకించారు. అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే మందుల సామేల్ చిత్ర పటాలకు పాలాభిషేకం చేసి బాణసంచా కాల్చారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ లాజర్, ఏఈఓలు వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్, విద్యుత్ శాఖ ఏఈ వేణుగోపాల్, మండల పంచాయతీ అధికారి మారయ్య, డిప్యూటీ తహసీల్దార్ మహ్మద్ షేక్, పీఏసీఎస్ చైర్మన్ పాలెపు చంద్రశేఖర్, పార్టీ మండల అధ్యక్షుడు వై.నరేష్, పాలకుర్తి రాజయ్య, నెమురుగొమ్ముల శాతవాహనరావు, అబ్బాస్, కందుకూరి లక్ష్మయ్య, గోపాల్‌రెడ్డి, శాగంటి రాములు, వంశీ, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్ (ఎస్) : కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన రైతులకు రుణమాఫీ సందర్భంగా మండల కేంద్రంలోని రైతు వేదికలో పండుగ వాతావరణం నెలకొన్నది. రైతులు, అధికారులు రైతు వేదిక వద్ద సీఎం వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. అనంతరం కాంగ్రెస్ శ్రేణులు బాణసంచా కాల్చి, స్వీట్లు పంచుకున్నారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి నాగేంద్రశర్మ, తహసీల్దార్ వినోద్‌కుమార్, ఎంపీడీఓ హసీం, మండల వ్యవసాయాధికారిణి దివ్య, రైతులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

రామన్నగూడెం రైతువేదికలో సంబురాలు

అర్వపల్లి : రైతులకు రుణమాఫీ అమలు కావడంపై హర్షం వ్యక్తం చేస్తూ రామన్నగూడెంలోని రైతువేదికలో గురువారం సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా అధికారులు రుణమాఫీకి సంబంధించి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అనంతరం రైతులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాసులు, ఏఓ మల్లారెడ్డి, ఏఈఓలు శోభారాణి, సత్యం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్ష, ఉపాధ్యక్షులు అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, నర్సింగ శ్రీనివాస్‌గౌడ్, మండల అధ్యక్షుడు మోరపాక సత్యం, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు వేల్పుల రమేష్, శిగ నసీర్‌గౌడ్, రైతులు, నాయకులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

మద్దిరాల : రాష్ట్ర ప్రభుత్వం రైతుల పంట రుణాలను మాఫీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముక్కాల అవిలమల్లు యాదవ్ ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వాసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, పాక అమృతమల్లు, పచ్చిపాల వెంకన్న, మద్దెల భిక్షపతి, మాన్‌సింగ్, తదితరులు పాల్గొన్నారు.

మాట తప్పని నాయకుడు సీఎం రేవంత్‌రెడ్డి

మద్దిరాల : మాట తప్పని నాయకుడు సీఎం రేవంత్‌రెడ్డి అని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్, పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి అన్నెపర్తి జ్ఞానసుందర్ అన్నారు. గురువారం రైతు రుణమాఫీ నిధుల విడుదల సందర్భంగా ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అమీన్‌సింగ్, మండల స్పెషల్ ఆఫీసర్ నాగయ్య, ఎంపీడీఓ సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముక్కాల అవిలమల్లు యాదవ్, నాయకులు పచ్చిపాల సుమతి వెంకన్న, వాసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మట్టిపెల్లి లింగయ్య, నలమాస ఉపేందర్, వల్లపు రమేష్, కసనబోయిన లింగయ్య, పాలబిందెల శ్రీనివాస్, పాల్గొన్నారు.

చివ్వెంల : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు రుణమాఫీ కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు రూ.లక్ష రుణమాఫీ చేయడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో మండల అధికారులు పాల్గొన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో టపాసులు కాల్చి సంబురాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి జగదీశ్వర్ రెడ్డి, తహసీల్దార్ క్రిష్ణయ్య, ఎంపీడీఓ సంతోష్ కుమార్, ఏఓ ఆశాకుమారి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ధరావతు వీరన్న నాయక్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

నూతనకల్ : ప్రభుత్వం రుణమాఫీ డబ్బులు విడుదల చేసిన సందర్భంగా రైతు వేదికల్లో రైతులు సంబురాలు జరుపుకున్నారు. గురువారం మండల పరిధిలోని తాళ్లసింగారం రైతువేదిక కార్యాలయంలో అధికారులు ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమానికి రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, రుణమాఫీ లబ్ధిదారులు రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి సుధాకర్ రెడ్డి, తహసీల్దార్ ఎం. శ్రీనివాసరావు, ఎంపీడీఓ సునీత, ఏఓ మురళీబాబు, కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్‌రెడ్డి, కందాల దామోదర్‌రెడ్డి, భూరెడ్డి సంజీవరెడ్డి, తాడూరి లింగయ్య, గోరుగంటి రాంకిషన్‌రావు, గుగులోతు కృష్ణ, పన్నాల సైదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : రుణమాఫీ సందర్భంగా మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతులు సంబురాలు నిర్వహించారు. గురువారం రైతువేదికలో అధికారులు ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరై సీఎం రేవంత్‌రెడ్డి సందేశాన్ని తిలకించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి రాములు, కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ కార్యదర్శి తూముల భుజంగరావు, పీఏసీఎస్ చైర్మన్ వెన్న సీతారాంరెడ్డి, తహసీల్దార్ మహేందర్‌రెడ్డి, ఎంపీడీఓ వెంకటేశ్వరరావు, మండల వ్యవసాయ అధికారి బి.కృష్ణసందీప్, మాజీ జెడ్పీటీసీ పిన్నాని కోటేశ్వరరావు, అనిరెడ్డి వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్‌లో ర్యాలీ..

రైతుల రుణాలను ఒకే విడతలో మాఫీ చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీకే దక్కిందని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, టీపీసీసీ కార్యదర్శి తూముల భుజంగరావు, పార్టీ మండల అధ్యక్షుడు తూముల సురేష్‌రావులు అన్నారు. గురువారం రుణమాఫీ సంబరాల్లో భాగంగా సీఎం రేవంత్‌రెడ్డి, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ పిన్నాని కోటేశ్వరరావు, నారాయణ ప్రవీణ్‌రెడ్డి, అడ్డి కేశవులు, మామిడి వెంకటేశ్వర్లు, గుర్రం అమృతారెడ్డి, శ్రీనివాస్, శెనగాని రాంబాబు, భూక్య సందీప్ రాథోడ్, శివనాయక్ తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి : కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేయడం పట్ల తుంగతుర్తి మండల పరిధిలోని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రైతు వేదికల వద్ద సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి విక్రమార్క, ఎమ్మెల్యే మందుల సామేల్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.



చివ్వెంలలో రైతు వేదిక వద్ద కాంగ్రెస్ నాయకుల సంబురాలు



నూతనకల్ : వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరైన అధికారులు, రైతులు



ఆత్మకూరులోని రైతు వేదికలో..



తుంగతుర్తి : కొత్తగూడెం రైతు వేదికలో..



అర్వపల్లి : రామన్నగూడెం రైతువేదిక వద్ద..



పెన్‌పహాడ్ : ర్యాలీ నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

రాయల చంద్రశేఖర్ ఆశయాలను సాధిద్దాం

తుంగతుర్తి : రైలు ప్రమాదంలో అమరుడైన సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు రాయల చంద్రశేఖర్ ఆశయాలను సాధిద్దామని సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ సూర్యాపేట జిల్లా కమిటీ సభ్యుడు పేర్ల నాగయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలోని దుబ్బాక సంజీవరెడ్డి విజ్ఞాన కేంద్రం వద్ద ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ జిల్లా కమిటీ సభ్యులు వేర్పుల లక్ష్మన్న, గొడ్డలి నర్సయ్య, కొండగడుపుల శ్రీను, సలీం, బోయిని లింగమ్మ, బోయిన సోనయ్య, తడకమల్ల సైదులు, వెంకన్న, తడకమల్ల సుధాకర్, రాజమ్మ తదితరులు పాల్గొన్నారు.

నేడు సుధా బ్యాంకు సర్వసభ్య సమావేశం

భానుపురి : సుధా కో–ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ –సూర్యాపేట 25వ వార్షిక సర్వసభ్య సమావేశాన్ని శుక్రవారం పట్టణంలోని త్రివేణి ఫంక్షన్ హాల్‌లో నిర్వహిస్తున్నట్లు బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్ పెద్దిరెడ్డి గణేష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సభ్యులందరూ సకాలంలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి..

- సంకినేని వెంకటేశ్వరరావు



మాట్లాడుతున్న సంకినేని వెంకటేశ్వరరావు

తుంగతుర్తి : మోసపూరిత హామీలతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఉద్యోగుల విశ్రాంతి భవనంలో జరిగిన బీజేపీ కార్యవర్గ సమావేశంలో మాట్లాడారు. వర్షాకాలం మొదలైనా ఇప్పటివరకు రైతులకు పెట్టుబడి సాయం అందించలేదని అన్నారు. ఎన్నికలకు ముందు ప్రతిఒక్కరికి 2లక్షల రుణమాఫీ చేస్తామని ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు రేషన్ కార్డును కుటుంబంగా పరిగణించి రెండు లక్షల రుణమాఫీ చేస్తామని ప్రకటించడం రైతులను మోసం చేయడమేనని అన్నారు. పాస్‌బుక్ ఆధారంగా రెండు లక్షలలోపు రుణాలు తీసుకున్న ప్రతి ఒక్కరికి రుణమాఫీ తక్షణమే అమలు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో బీజేపీ నాయకులు బొబ్బ భాగ్యరెడ్డి, పోరెడ్డి కిషోర్ రెడ్డి, కడియం రామచంద్రయ్య, పార్ల శ్రీలత రెడ్డి, సాయిబాబా, రాజు, వీరేంద్ర, కిషన్, తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంలో పీఆర్‌టీయూ ముందంజ

నూతనకల్ : విద్యా, ఉద్యోగ రంగాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారంలో పీఆర్‌టీయూ టీజీ ముందంజలో ఉంటుందని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చింతారెడ్డి రామలింగారెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ టీజీ మండల అధ్యక్ష, కార్యదర్శులు ఇరుగు సోమయ్య, ఉప్పు నాగయ్య, మండల విద్యాధికారి రాములు నాయక్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు మహేశ్వరం వెంకటయ్య, మేడిపల్లి శ్రీనివాస్, గునగంటి శ్రీనివాస్, నెమ్మాని కోటేశ్వర్‌రావు, కాసర్ల శ్రీనివాస్‌రెడ్డి, ఝాన్సీమాధవి, రాంకుమార్‌రెడ్డి, జహీర్ తదితరులు పాల్గొన్నారు.

నోట్ పుస్తకాల పంపిణీ

అర్వపల్లి : ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే రేఖ చారిటబుల్ ఫౌండేషన్ ధ్యేయమని ఆ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు డాక్టర్ బోయలపల్లి రేఖ చెప్పారు. తాను చిన్ననాడు విద్యనభ్యసించిన పాఠశాల అయిన అడివెంల ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు గురువారం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా నోట్ పుస్తకాలను పంపిణీ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మద్ది పద్మ, హెచ్ఎం లింగంపెల్లి యాదమ్మ, ఉపాధ్యాయురాలు కరుణ, అంగన్‌వాడీ టీచర్లు కళమ్మ, సరోజ, స్థానిక నాయకులు బండారు నాగరాజు, శతకోటి శైలేంధర్, అబ్బగాని గౌతం, శివ తదితరులు పాల్గొన్నారు.

బీసీ డిక్లరేషన్ అమలు చేయాలని వినతి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

తిరుమలగిరి : కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు చేయాలని బీసీ ఫెడరేషన్ కులాల సమితి నాయకులు గురువారం భువనగిరి పార్లమెంట్ సభ్యుడు చామల కిరణ్‌కుమార్‌రెడ్డికి తిరుమలగిరిలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎల్సోజు నవీన్ మాట్లాడారు. ఫెడరేషన్ కులాలకు కార్పొరేషన్లు ప్రకటించి పాలక మండలిని నియమించాలని కోరారు. స్థానిక సంస్థల్లో బీసీల ఏ, బీ, సీ, డీ వర్గీకరణ అమలు చేయాలని కోరారు. బీసీ సంక్షేమ శాఖకు రూ.2 వేల కోట్లు కేటాయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి నియోజకవర్గ అధ్యక్షుడు ఉపేందర్, రాఖేష్, రాజేందర్, కొమురమల్లు, కుమార్, కందుకూరి లక్ష్మయ్య, పత్తెపురం సుధాకర్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జగదీష్‌రెడ్డి జన్మదిన వేడుకలు



కేక్ కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే కిషోర్, తదితరులు

సూర్యాపేటటౌన్ : మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి జన్మదిన వేడుకలను జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు బడుగుల లింగయ్య యాదవ్, మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, నాయకులు నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, వైవీ, గండూరి ప్రకాష్, గోపగాని వెంకటనారాయణగౌడ్, పుట్టా కిషోర్, సవరాల సత్యనారాయణ, బూర బాలసైదులుగౌడ్, వుప్పల ఆనంద్, ఆకుల లవకుశ, భిక్షం తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి : ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక తెలంగాణ చౌరస్తాలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంకెపల్లి రఘునందన్‌రెడ్డి, కొమ్మినేని సతీష్, ఆకుల వీరయ్య, నరోత్తమ్‌రెడ్డి, కందుకూరి బాబు, సురేందర్, వీరయ్య, యాకూబ్‌నాయక్, ప్రవీణ్, త్రిశూల్ పాల్గొన్నారు.

ఆర్‌ఎంపీ, పీఎంపీల హర్షం

తిరుమలగిరి : రాష్ట్ర ప్రభుత్వం ఆర్‌ఎంపీలను, పీఎంపీలను గుర్తించి వారికి ఉచిత శిక్షణ ఇస్తామని ప్రకటించడం పట్ల ఆర్‌ఎంపీ, పీఎంపీ మండల శాఖ అధ్యక్షుడు జలగం రామచంద్రం గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. గురువారం స్థానిక తెలంగాణ చౌరస్తాలో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, దామోదర రాజనర్సింహ, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎంపీ కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే మందుల సామేల్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో కార్యదర్శి నాగరాజు గౌడ్, శ్రీనివాస్, రమేష్‌నాయక్, లక్ష్మణ్ గౌడ్ పాల్గొన్నారు.

అర్వపల్లి : ఆర్‌ఎంపీ, పీఎంపీలకు తగు శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్లు జారీ చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించడాన్ని హర్షిస్తూ ఆర్‌ఎంపీ, పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం అర్వపల్లిలో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి రాజనర్సింహ, ఎంపీ కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే సామేల్, మాజీ మంత్రి దామోదర్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో జేరుపోతుల లక్ష్మణ్, మద్దెల రవి, బాసాని లక్ష్మణ్, ఏర్పుల వెంకన్న, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



అర్వపల్లిలో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న ఆర్‌ఎంపీ, పీఎంపీలు

యువత డ్రగ్స్, గంజాయికి అలవాటు పడొద్దు



సూర్యాపేట టౌన్ : మాట్లాడుతున్న డీఎస్పీ రవి



తిరుమలగిరి : మాట్లాడుతున్న సీఐ రఘువీర్‌రెడ్డి

సూర్యాపేటటౌన్ : డ్రగ్స్, గంజాయి తదితర మత్తు పదార్థాలకు యువత అలవాటు పడి తమ జీవితాలను బలి చేసుకోవద్దని సూర్యాపేట డీఎస్పీ జి.రవి సూచించారు. ఎస్పీ సన్‌ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు డ్రగ్స్ నిర్మూలనపై గురువారం శ్రీ వేంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మత్తు పదార్థాల నిర్మూలనలో యువత భాగస్వామ్యం కావాలని కోరారు. విద్యార్థులందరూ డ్రగ్స్, గంజాయి తదితర ఆరోగ్యానికి హానికరమైన పదార్థాల గురించి తెలుసుకొని వాటికి దూరంగా ఉండాలని సూచించారు. ఎస్పీ ఇంజనీరింగ్ కళాశాలలో యాంటీ డ్రగ్స్ కమిటీలు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్, కళాశాల డైరెక్టర్ కిరణ్‌కుమార్, హెచ్‌ఓడీ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి : విద్యార్థులు డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని నాగారం సీఐ రఘువీర్‌రెడ్డి కోరారు. గురువారం మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిరావు పూలే బీసీ వెల్ఫేర్ కళాశాలలో డ్రగ్స్ నివారణపై పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. డ్రగ్స్ నివారణకు కృషి చేయాలని, పిల్లల ప్రవర్తనపై ఉపాధ్యాయులు ఎప్పుడూ నిఘా ఉంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి ఎస్ఐ సత్యనారాయణ గౌడ్, ప్రిన్సిపాల్ సునీత పాల్గొన్నారు.

మద్దిరాల : విద్యార్థులు మాదక ద్రవ్యాలకు, గంజాయి లాంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఎస్ఐ మధునాయుడు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మాదక ద్రవ్యాలపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఎవరైనా గంజాయి అమ్మినట్లు, కొన్నట్లు తెలిస్తే తమకు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ మల్లయ్య, సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

నూతనకల్ : సమాజాన్ని చెడు వైపు పయనింపజేస్తున్న మాదక ద్రవ్యాల పట్ల విద్యార్థులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ జూకూరి సైదులు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మాదక ద్రవ్యాల నిర్మూలనపై విద్యార్థులకు నిర్వహించిన అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడారు. గంజాయి, డ్రగ్స్‌కు బానిసలుగా మారి యువత జీవితాలను కోల్పోతున్నారని తెలిపారు. గంజాయి, డ్రగ్స్ సేవిస్తున్న వారి వివరాలు తెలిసినట్లయితే పోలీసు శాఖకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం రాములు నాయక్, హెడ్‌కానిస్టేబుల్ వీరబోయిన మల్లయ్య, రాము పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : మాదక ద్రవ్యాల నియంత్రణ పట్ల విద్యార్థులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ రవీందర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మాదక ద్రవ్యాల నిర్మూలనపై భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు నిర్వహించిన అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

సైబర్ నేరాల నియంత్రణపై అవగాహన..

అర్వపల్లి : సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ ఎస్‌కె.యాకూబ్ కోరారు. ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్ ఆదేశాల మేరకు గురువారం అర్వపల్లిలోని జెడ్పీహెచ్ఎస్‌లో పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన సదస్సును నిర్వహించారు. బ్యాంక్ ఖాతా, ఏటీఎం, ఓటీపీ వివరాలను ఇతరులకు తెలియజేయవద్దని సూచించారు. సైబర్ మోసాలపై 1930 టోల్‌ఫ్రీ నంబరుకు ఫిర్యాదు చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం విజయలక్ష్మి, ఏఎస్ఐ రాములు, పీడీ పి.మల్లేష్, కళాబృందం ఇన్‌చార్జ్ యల్లయ్య, గోపి, కృష్ణ, చారి, నాగార్జున, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.